కనీస వేతనం ఇవ్వాలని ధర్నా

● జిల్లా వ్యాప్తంగా ఆశావర్కర్ల నిరసన

సాక్షి, నెట్‌వర్క్: కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న ఆశావర్కర్లు ధర్నా చేపట్టారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పలు మండలాల తహసీల్దార్లకు వినతిపత్రాలు అందజేశారు. పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరారు.

■ నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్, సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య వారికి మద్దతు తెలిపారు. అనంతరం ఆశా వర్కర్లు జిల్లా వైద్యాధికారి స్వరాజ్యలక్ష్మికి వినతిపత్రం అందజేశారు.

■ కొల్లాపూర్‌లోని ఆర్డీఓ కార్యాలయం ఎదుట ఆశా వర్కర్లు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్ మాట్లాడారు. ఆశావర్కర్లకు నెలకు రూ.18 వేల వేతనం చెల్లించాలన్నారు. పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఏఓ భరత్‌కుమార్‌కు అందజేశారు.

■ కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశావర్కర్ల యూనియన్ మండల ప్రతినిధులు ఉప్పునుంతల తహసీల్దార్ ప్రమీలను కలిసి వినతిపత్రం అందజేశారు. చింతల నాగరాజు, ఆశా వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు గెల్వమ్మ, వెంకటమ్మ, సుగుణమ్మ, సీఐటీయూ నాయకులు రవి, చిన్న పాల్గొన్నారు.

■ వెల్దండ మండలంలోని ఆయా గ్రామాల్లో పని చేస్తున్న ఆశా కార్యకర్తలు తహసీల్దార్ కార్తీక్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఆశా కార్యకర్తలు స్వప్న, మంగమ్మ, యాదమ్మ, వసంత, తదితరులు ఉన్నారు.

■ చారకొండ మండలంలోని ఆశాకార్యకర్తలు తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సునీతకు వినతి పత్రం అందజేశారు. బకాయిలు చెల్లించాలని కోరారు. వలీయా బేగం, విద్యారాణి, సనా, శివలీలా, సత్యవతి, అలివేలు, యాదమ్మ, రజియా, సుమలత తదితరులు ఉన్నారు.

■ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలకపల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆశావర్కర్లు ధర్నా నిర్వహించారు. రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు బోపాస్ లక్ష్మణ్ మాట్లాడుతూ లెప్రసి పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఈనెల 19న కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం తహసీల్దార్ జాకీర్ అలీకి వినతి పత్రం అందజేశారు. పుష్ప, స్వప్న, కురువమ్మ, లక్ష్మమ్మ, శ్రీలత, అలివేలు తదితరులు పాల్గొన్నారు.


నాగర్‌కర్నూల్‌లో డీఎంహెచ్‌ఓ స్వరాజ్యలక్ష్మికి వినతిపత్రం ఇస్తున్న ఆశావర్కర్లు

■ తాడూరులో ఆశావర్కర్లకు చేపట్టిన ధర్నాకు కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కాశన్న మద్దతు తెలిపారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ కిరణ్మయికి అందజేశారు.

■ ఆశ కార్యకర్తల సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు హెచ్చరించారు. కల్వకుర్తి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఆశావర్కర్లు తహసీల్దార్ ఇబ్రహీం కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రఫిక సుల్తానా, సుభద్ర, సదాలక్ష్మి, హసీనా, చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

■ అచ్చంపేట తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆశావర్కర్లు ధర్నా నిర్వహించారు.ఆశా వర్కర్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రజిత, సీపీఎం నాయకుడు రాములు, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు సయ్యద్, శివలీల, సైదమ్మ, తదితరులు పాల్గొన్నారు.


కొల్లాపూర్‌లో ఏఓ భరత్‌కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఆశావర్కర్లు


వెల్దండలో..


కల్వకుర్తిలో..

క్లుప్తంగా

అనర్హులను తొలగించాలని ఫిర్యాదు

తిమ్మాజిపేట: మండల కేంద్రంలోని మద్యం డిపోలో హమాలీలుగా పని చేస్తున్న వారిలో కొందరు అనర్హులు ఉన్నారని వారిని తొలగించాలని కాంగ్రెస్ మండల నాయకులు జిల్లా అదనపు కలెక్టర్ అమరేందర్‌కు ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శ్రీనివాస్‌బహదూర్, లక్ష్మీనారాయణ, ఏఎంసీ డైరెక్టర్ మాధవులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వరుణ్‌కుమార్, రజక సంఘం అధ్యక్షుడు రమేష్ సోమవారం జిల్లా అదనపు కలెక్టర్‌ను కలిశారు. మద్యం డిపోలో బినామీ పేర్లతో పని చేస్తున్న వారి వివరాలను అందించారు.

జిల్లా కన్వీనర్‌గా సలీం

నాగర్‌కర్నూల్‌రూరల్: ఆవాజ్ మైనార్టీల సంక్షేమ సంఘం జిల్లా కన్వీనర్‌గా ఎండీ సలీంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక పట్టణంలో రెండురోజులుగా ఆవాజ్ మైనార్టీల సంఘం జిల్లా సమావేశాలు నిర్వహించారు. సోమవారం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండీ జబ్బార్, రాష్ట్ర నాయకులు అబ్దుల్ ఖాన్ ఆధ్వర్యంలో కమిటీని ఎంపిక చేశారు. కమిటీ సభ్యులుగా వహీద్‌ఖాన్ జమాలుద్దీన్, సలీం, అమీద్, ఖాదర్, మహ్మద్ ఖాజాలు ఎంపికయ్యారు. మైనార్టీ హక్కుల సాధన కోసం కృషి చేయాలని కమిటీ సభ్యులకు సూచించారు.

నిబంధనలు ఉల్లంఘించొద్దు



బల్మూర్: వాహనదారులు నిబంధనలు ఉల్లంఘించొద్దని ఎస్‌ఐ రమాదేవి పేర్కొన్నారు. మండల కేంద్రం బల్మూర్–అచ్చంపేట రహదారిపై సోమవారం పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా లైసెన్స్‌లు లేని, హెల్మెట్ ధరించని వాహనదారులకు జరిమానాలు విధించారు. అనంతరం ఎస్‌ఐ మాట్లాడుతూ రోడ్డు నియమనిబంధనలు పాటించనివారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దన్నారు. పోలీస్ సిబ్బంది, వాహనదారులు ఉన్నారు.

నిధులు కేటాయించాలి



కల్వకుర్తి రూరల్: దళితులకు జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పులిజాల పరశురాములు డిమాండ్ చేశారు. సోమవారం కల్వకుర్తి సీఐటీయూ కార్యాలయంలో సంఘం డివిజన్ స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. చేవెళ్లలో ప్రకటించిన విధంగా నిరుద్యోగులకు అంబేద్కర్ అభయ హస్తం పథకంలో భాగంగా రూ.12 లక్షలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో అశోక్, వెంకటయ్య, శ్రావణ్ కుమార్, రాజేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

కోడేరు: సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం అయ్యిందని సీపీఎం మండల కార్యదర్శి నర్సింహ పేర్కొన్నారు. సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో శివశంకర్ వరప్రసాద్, రాజేష్, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

మూర్ఛతో సొమ్మసిల్లిన ఉపాధి కూలీ

బల్మూర్: మూర్ఛతో ఉపాధి కూలీ సొమ్మసిల్లిన ఘటన సోమవారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ఉపాధి కూలీ డి. రామస్వామి తన భార్యతో కలిసి సోమవారం ఉపాధి హామీ పథకంలో పనుల చేయడానికి వెళ్లారు. పనులు చేస్తుండగా మూర్ఛతో కిందపడ్డాడు. చికిత్స నిమిత్తం అచ్చంపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న రామస్వామిని ఎంపీడీఓ రాఘవులు, ఏపీఈఓ సువర్ణ, వెంకట్‌రెడ్డి పరామర్శించారు.

కేబుల్ వైర్ల చోరీపై ఫిర్యాదు

వంగూరు: మండలంలోని వెలుమలపల్లి స్టేజీ సమీపంలోని పలువురు రైతుల వ్యవసాయ బోర్ల వద్ద ఉన్న కేబుల్‌ను ఆదివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. దాదాపు పదిమంది రైతులకు సంబంధించిన కేబుల్‌ను తీసుకెళ్లినట్లు సమాచారం. బాధిత రైతులు సోమవారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. చోరీకి పాల్పడ్డ వ్యక్తులను త్వరలో పట్టుకుంటామని ఎస్‌ఐ మహేందర్ తెలిపారు.

శివాలయం నిర్మాణానికి భూమిపూజ



కోడేరు: మండలంలోని ఖానాపూర్‌లో నూతన శివాలయం నిర్మాణానికి గ్రామస్తులు భూమి పూజ చేశారు. అర్చకులు గణపతిపూజ, నవగ్రహ పూజ, వాస్తుపూజ, అవహిత తదితర పూజలు నిర్వహించారు. అర్చకులు రాఘవేంద్రశర్మ, ఆలయ కమిటీ సభ్యులు ఆది శ్రీను, దుర్గయ్య, అర్జునయ్య, కుర్మయ్య, ఆది శేషయ్య, రామ్‌లక్ష్మణ్, బుడ్డయ్య, తదితరులు పాల్గొన్నారు.

నర్సరీల పరిశీలన

వంగూరు: మండలంలోని ఉప్పల్‌పహాడ్, వెంకటాపూర్, వెలుమలపల్లి, వంగూరు గ్రామాల్లో ఏర్పాటు చేసిన నర్సరీలను సోమవారం ఎంపీడీఓ బ్రహ్మాచారి పరిశీలించారు. నిర్వాహకులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నిధులు ఇవ్వాలని ఎమ్మెల్సీకి వినతి



కల్వకుర్తి రూరల్: ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీలుగా ఎన్నికైన విజయశాంతి, అద్దంకి దయాకర్‌లను ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా డీసీసీ కార్యదర్శి తోటపల్లి మాజీ సర్పంచ్ పసుల రాజేష్ రెడ్డి సోమవారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించాలని వారికి విన్నవించారు.

ఇళ్ల స్థలాలు ఇవ్వాలని రిలే నిరాహార దీక్ష

పెంట్లవెల్లి: మండల కేంద్రంలో ఉన్న సర్వే నంబర్ 22, 27 గల ప్రభుత్వ భూమిని వెంటనే పేదలకు ఇళ్ల స్థలాల కోసం కేటాయించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు అన్నారు. అందులో భాగంగా సోమవారం మండల కేంద్రంలో ఇళ్ల స్థలాల కోసం అర్హులైన వారు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన దీక్షలలో పాల్గొని మద్దతు తెలిపారు. ఆ సర్వే నంబర్‌లో దాదాపు 40 రోజులపాటు అక్కడే గుడిసెలు వేసుకొని ఆందోళన పోరాటాలు నిర్వహించి పాదయాత్రగా తహసీల్దార్, ఆర్డీఓలకు వెళ్లా ఆయా అధికారులకు వినతిపత్రాలు ఇచ్చారన్నారు. సమస్య పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చి విస్మరించడం సరికాదన్నారు. నాయకులు ఈశ్వర్, హనుమంతు, కురుమయ్య, చిట్టెమ్మ, వెంకటస్వామి, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న పర్వతాలు

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

తెలకపల్లి: విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, చదువుపై దృష్టిని కేంద్రీకరించాలని అర్మ్య డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ టిఫిన్స్ కౌన్సిల్ ఏసీపీ శ్రీరామ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా న్యాయసేవ అధికార సంస్థ చైర్మన్ సెక్రెటరీ ఆదేశాల మేరకు చైల్డ్ ఫ్రెండ్లీ లీగల్ సర్వీసెస్ ఫర్ చిల్డ్రన్స్ స్కీమ్ గురించి అవగాహన కల్పించారు. లీగల్ సర్వీస్ యూనిట్ ఫర్ చిల్డ్రన్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. చైల్డ్ హెల్ప్ లైన్ 1098కు ఫోన్ చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసులు, పారాలీగల్ వలంటర్లు అరుణ, బాలస్వామి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న ఏసీపీ శ్రీరామ్

విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ

తిమ్మాజిపేట: మండలంలోని చేగుంటలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షలకు ఉపయోగపడే మెటీరియల్‌ను సోమవారం నేతాజీ యువజన సంఘం సభ్యులు అందజేశారు. యువజన సంఘం సభ్యుడు కటిక జగదీష్ స్మారకార్థం స్థానిక జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో పది పరీక్షలకు సిద్ధమవుతున్న 15 మంది విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లు, రబ్బర్లు, స్కేళ్లు, చాక్‌పీస్‌లు తదితర వస్తు సామాగ్రి పంపిణీ చేశారు. హెచ్‌ఎం శ్రీనివాసులు, సంఘం అధ్యక్షుడు రాములు, సభ్యులు గాలి రాజు, శ్రీశైలం, మల్లేష్, నర్సింహ, పరశురాం, శ్రీనివాసులు, బుచ్చన్న, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష ప్యాడ్ల అందజేత

కల్వకుర్తి రూరల్: మండలంలోని ఎల్లికట్ట ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మన సేవా సమితి ఆధ్వర్యంలో సమకూర్చిన పరీక్ష ప్యాడ్లను సోమవారం ఎస్‌ఐ మాధవరెడ్డి పంపిణీ చేశారు. ఎస్‌ఐ అమరేందర్ రెడ్డి, రవీందర్ నాయక్, ఉపాధ్యాయులు నరేష్, మన సేవా సమితి అధ్యక్షుడు వేణుగోపాలచారి, రవీందర్ రెడ్డి, కేశవులు, సందీప్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.


పెన్నులు ప్యాడ్లు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకుడు శివకుమార్ రావు

పెన్నులు, ప్యాడ్లు..

పెద్దకొత్తపల్లి: మండలంలోని సాతాపూర్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు పెన్నులు ప్యాడ్లను కాంగ్రెస్ నాయకుడు శివకుమార్ రావు సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల మొదటి ర్యాంకు నిలిచిన విద్యార్థులకు రూ.10 వేలు ప్రోత్సాహక బహుమతి అందజేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ భారతమ్మ, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి



నాగర్‌కర్నూల్‌రూరల్: కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం శ్రీనివాసులు డిమాండ్ చేశారు. సోమవారం వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించి రైతులతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జాతీయ మార్కెట్ ముసాయిదాను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. మద్దతు ధరలు నిర్ణయించి పార్లమెంటులో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కరపత్రాలు విడుదల చేశారు. రైతులు శ్రీనివాస్ రెడ్డి, కుమార్, చెన్నమ్మ, పుల్లయ్య, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల విద్య భవిష్యత్‌కు పునాదిలాంటిది

లింగాల: పాఠశాల విద్య భవిష్యత్‌కు పునాదిలాంటిదని ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కాసీం అన్నారు. మండలంలోని అబంట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం పాఠశాల వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాసీం మాట్లాడుతూ భవిష్యత్తును, లక్ష్యాన్ని నిర్ణయించేది పాఠశాల విద్య మాత్రమేనని అన్నారు. విద్యార్థులు నిర్వహించిన పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించారు. ఎంఈఓ బషీర్ అహ్మద్, హెచ్‌ఎం జ్యోతిరాణి, ఎస్‌ఐ నాగరాజు, సింగిల్ విండో చైర్మన్ హన్మంత్‌రెడ్డి, మాజీ సర్పంచు రవిశంకర్, సాయి రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



డీఐఈఓ ఆకస్మిక తనిఖీ

కందనూలు: జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పద్మావతి జూనియర్ కళాశాల, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, మైనారిటీ జూనియర్ కళాశాలల పరీక్ష కేంద్రాలను సోమవారం డీఐఈఓ వెంకటరమణ తనిఖీ చేశారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 33 కేంద్రాల్లో పరీక్ష నిర్వహించగా 7367 మంది విద్యార్థులకు గాను 6928 మంది హాజరయ్యారు. జనరల్ విభాగంలో 5640 మందికి 5323, ఒకేషనల్ విభాగంలో 1727 మందికి గాను 1605 మంది హాజరయ్యారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

మట్టి తరలింపును ఆపాలని వినతి



పెంట్లవెల్లి: మండల కేంద్రం నుంచి కొల్లాపూర్‌కు భారీ టిప్పర్ వాహనాలు రెండు నెలలుగా రాత్రింబవళ్లు తేడా లేకుండా నిరంతరం మట్టిని తరలిస్తున్నారని వెంటనే నిలిపివేయాలని బీఆర్‌ఎస్ నాయకులు సురేందర్‌గౌడ్ పెంట్లవెల్లి తహసీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో అబ్దుల్‌రఫీ, సుమన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ వర్కర్లకు కనీస వేతనం ఇవ్వాలి

నాగర్‌కర్నూల్‌రూరల్: అంగన్‌వాడీ వర్కర్లకు కనీస వేతనం ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పాత కలెక్టరేట్ ఆవరణలో 48 గంటల ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ శ్రీనివాసులు మాట్లాడుతూ అంగన్‌వాడీ వర్కర్లకు రూ.18 వేల వేతనం ఇవ్వాలని కోరారు. అంగన్‌వాడీ టీచర్లు చంద్రకళ, ప్రభావతి, సచిత్ర, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

సీఎన్‌ఆర్ విద్యార్థుల ప్రతిభ

కందనూలు: ఈ నెల 14, 15, 16 తేదీలలో స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో వనపర్తిలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి అండర్- 14 ఫుట్‌బాల్ బాల బాలికల పోటీలలో ఫైనల్లో హైదరాబాద్, ఉమ్మడి పాలమూరు జిల్లా తలపడ్డాయి. ఇందులో నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని సీఎన్‌ఆర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు టి. యక్షిత్, పి. త్రిశులేశ్వర్ పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయి ద్వితీయ స్థానంలో నిలిచారు. ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులను సోమవారం పాఠశాల ఫౌండర్ సి. భాస్కర్‌రావు చంద్రకళ, ప్రిన్సిపాల్ నరసింహమూర్తి, ఉపాధ్యాయులు అభినందించారు.



విద్యార్థులు ఒత్తిడికి గురికావొద్దు


లింగాల గురుకుల పాఠశాలలో విద్యార్థులకు వీడ్కోలు పలుకుతున్న ఉపాధ్యాయ బృందం

లింగాల: ఒత్తిడి గురికాకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాయాలని ప్రిన్సిపాల్ శ్రీనివాసులు విద్యార్థులకు సూచించారు. మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలుర గురుకుల పాఠశాల, కళాశాల ఆవరణలో సోమవారం 10వ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా 9వ తరగతి విద్యార్థులు పరీక్షలు రాయనున్న పది విద్యార్థులకు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ విద్యార్థులు పరీక్షల సమయంలో అనుసరించాల్సిన పలు విషయాలపై అవగాహన కల్పించారు. సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు అలరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు

ఉప్పునుంతల: మండలంలోని వెల్టూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం రవిశేఖర్ మాట్లాడుతూ శ్రద్ధతో చదువుకొని పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత: కేసు నమోదు

వెల్దండ: మండల కేంద్రంలో మోడల్‌స్కూల్ సమీపంలో సోమవారం ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను అదుపులోకి తీసుకోని కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ కురుమూర్తి తెలిపారు. బైరాపూర్ వాగు నుంచి నగారగడ్డతండాకు చెందిన యంజ్యానాయక్ ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తుండడంతో బ్లూకోర్టు సిబ్బంది ట్రాక్టర్‌ను అదుపులోకి తీసుకోని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ట్రాక్టర్ డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

అనారోగ్యంతో చెంచు యువకుడి మృతి

మన్ననూర్: అనారోగ్యంతో చెంచు యువకుడు మృతి చెందిన ఘటన అమ్రాబాద్ మండలంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మన్ననూర్ గ్రామంలోని లింగమయ్య కాలనీకి చెందిన కాట్రాజు వెంకటయ్య (36) కొన్నేళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. రోజురోజుకు ఆరోగ్య పరిస్థితి క్షీణించడంతో మృతి చెందాడు. మృతుడి భార్య నాలుగేళ్ల కిందట మృతి చెందింది. విషయం తెలుసుకున్న స్థానిక నాయకులు మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి


పెంట్లవెల్లి: వర్గీకరణపై సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీని నెరవేర్చాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కురుమయ్య డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలలో సోమవారం ఆయన మాట్లాడారు. అసెంబ్లీ సమావేశాలు పూర్తి అయ్యేలోపు మాదిగలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని కోరారు. ఎస్సీ వర్గీకరణ చట్టం అమలు అయ్యే వరకు గ్రూప్ 1, 2, 3లతో పాటు అన్ని ఫలితాలను నిలిపివేయాలని కోరారు. సింగోటం రాములు, పకీర్‌రాము, వెంకటేష్, నాగార్జున, పరశురాములు పాల్గొన్నారు.

బైండ్ల కులస్తులను ఏ గ్రూప్‌లో చేర్చాలి

నాగర్‌కర్నూల్‌రూరల్: ఎస్సీ ఏ గ్రూపులో బైండ్లను చేర్చాలని ఎంఎస్పీ జిల్లా కన్వీనర్ గూట విజయ్ డిమాండ్‌చేశారు. నాలుగు రోజులుగా మాదిగ కులస్తుల ఆధ్వర్యంలో స్థానిక బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద చేపట్టిన ఎస్సీ వర్గీకరణ దీక్షలకు బైండ్ల కులస్తులు సోమవారం మద్దతు తెలిపారు. ఎమ్మార్పీఎస్ నాయకులు నాగన్న, యాకోబు, చంద్రస్వామి, పరశురాములు, బైండ్ల వెంకటస్వామి, బైండ్ల డప్పు లక్ష్మణ్, బైండ్ల నిరంజన్, బైండ్ల దశరథం తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష

అచ్చంపేట రూరల్: ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అసెంబ్లీలో ఆమోదించి అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ సోట కాశీం డిమాండ్ చేశారు. సోమవారం అచ్చంపేటలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఎమ్మార్పీఎస్ అచ్చంపేట ఇన్‌చార్జ్ సాంబశివరావు, మహేష్, వెంకటయ్య, ఆంజనేయులు, రాజు, శంకర్ మాదిగ, బాల్‌రాజు, రమేష్, గణేష్, నాగరాజు, రాము, కరుణాకర్ పాల్గొన్నారు.


అచ్చంపేటలో నిరాహార దీక్షలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు

వర్గీకరణ అమలు చేసే వరకు పోరాటం

కొల్లాపూర్: వర్గీకరణ అమలుకోసం ఎమ్మార్పీఎస్ నాయకులు చేపట్టిన దీక్షలు కొల్లాపూర్‌లో సోమవారం నాటికి ఐదో రోజుకు చేరుకున్నాయి. కొండూరు రాములు, శీలం అగ్రస్వామి, కారంగి నర్సింహ్మా, కురుమయ్య, పుట్టపాగ రాము తదితరులు ఉన్నారు.

5వ రోజుకు చేరిన రిలే దీక్షలు

కోడేరు: మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్‌లో ఎమ్మార్పీఎస్ చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారం ఐదవ రోజుకు చేరాయి. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మిద్దె కృష్ణయ్య మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి మాదిగలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. సోమనాథ్, మిద్దె రామకృష్ణ, జోగు నాగేషయ్య, యాపచెట్టు లాలు, ఆది శరత్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.